కళాశాలల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పీ ప్రావీణ్య

ఖిలావరంగల్, ఫిబ్రవరి 22: డిగ్రీ కళాశాలల అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. వరంగల్ కలెక్టరేట్‌లో డిగ్రీ కళాశాలల 'డిస్ట్రిక్ట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ అండ్ రివ్యూ కమిటీ (డీసీఈడీఆర్) సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల డ్రాప్ ఔట్ శాతాన్ని తగ్గించాలని సూచించారు. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందేలా ప్రతి డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాలను నిరంతరంగా నిర్వహించాలన్నారు. కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్, వరంగల్, వర్ధన్నపేట, సీకేఎం డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ జీ శ్రీనివాస్, డాక్టర్ జీ పోషయ్య, ఏ ధర్మారెడ్డి, డీఆర్డీవో కౌసల్యదేవి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, డీఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనాథ్, డాక్టర్ బీ విష్ణుకుమార్, ఎం నరేందర్, పీ త్యాగయ్య, డాక్టర్ శివనాగశ్రీను, డాక్టర్ ఎం సోమయ్య, షహీన్ సుల్తానా, పీ వీరన్న పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

సోమక్క చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి

రాయపర్తి, ఫిబ్రవరి 22: మండలంలోని పలువురిని గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. మండలకేంద్రంలో పోగులకొండ సోమక్క, మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీనివాస్, బురహన్‌పల్లికి చెందిన కుశ బుచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ అనిమిరెడ్డి, జడ్పీటీసీ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, నాయకులు సుధీర్‌రెడ్డి, సురేందర్‌రావు, నయీం, నర్సయ్య, మధు ఉన్నారు.

సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 22: సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. 3వ డివిజన్ పైడిపల్లిలో జన్ను అరునాకర్ ఆధ్వర్యంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్, కంపాక్స్‌లు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి స్వర్ణ, జన్ను అభిషేక్, సుధాకర్, ఎలియా, రాము, బాలరాజు, ఎల్లయ్య, భిక్షపతి, రవి, బుద్ధ పెద్దన్న పాల్గొన్నారు. అలాగే, ఇటీవల మృతి చెందిన పరికి వజ్రమ్మ, చిలుక బాబు కుటుంబాలకు 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.

ఉచితంగా టెంట్ సామగ్రి అందజేత

నర్సంపేట, ఫిబ్రవరి 22: పట్టణంలోని మార్కండేయ కాలనీ ప్రజలు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఉచితంగా టెంటు సామగ్రిని దాత గోక రామస్వామి గురువారం అందించారు. గోక లీలావతి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోక వినోద్ ఆధ్వర్యంలో గోక లీలావతి జ్ఞాపకార్థం కాలనీ వాసులకు ట్రస్ట్ వ్యవస్థాపకుడు గోక రామస్వామి అందించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పెండెం శివానంద్, కార్యదర్శి బాల్నె సుభాష్, ఉపాధ్యక్షుడు ఆడెపు కొమ్మాలు, జడల శ్రీనివాస్, అడ్డగట్ల రవి, గొల్లపెల్లి మల్లేశం, పర్ష శ్రీధర్, కొంగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, మేడారం వెళ్లే భక్తులకు నర్సంపేటలోని ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాస్కులు పంపిణీ చేశారు. ఎస్సై శీలం రవి, వలంటీర్లు బానోత్ నాగరాజు, బీ ఆదర్శ, గట్టు నాగరాజు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కారు హయాంలో ఇంటింటికీ సంక్షేమం

చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ పద్మ

కరీమాబాద్, ఫిబ్రవరి 22: కేసీఆర్ సర్కారు హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిందని పద్మ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **SIDDAMSHETTY VASANTHA KUMARI** (New Name), previously called **SIDDAMSHETTY VASANTA KUMARI** (Old Name), and residing at # H.No. 16-5-137/2, PERUKAWADA, RAILWAY GATE, WARANGAL - 506002.
NTW-00

★I, JANGA SREEMATHI W/o. AVULA RAJAIAH R/o. H.No. 2-10-399, Teachers Cly, Ph-2, Waddepally, Hanamkonda, Warangal TS-506370 changed name as AVULA SRIMATHI.
NT-311621

PLOT FOR SALE

★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ॥ 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475
NTW-323017

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఆత్మకూరు : అగ్రంపహాడ్ జాతరను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఎల్కతుర్తి : దామెరలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నల్లబెల్లి : మద్ది మేడారంలో మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే దొంతి

నడికూడ : కంఠాత్మకూర్‌లో సమ్మక్క తల్లిని తీసుకొస్తున్న పూజారులు

శాయంపేట : సమ్మక్క తల్లిని గద్దెపైకి తీసుకొస్తున్న పూజారి చెక్క రఘుపతి

తల్లుల చెంతకు పోటెత్తిన భక్తులు

- జనసంద్రంగా మినీ మేడారాలు
- గద్దెలకు చేరిన సమ్మక్క తల్లి
- పలువురు నాయకుల మొక్కులు

ఆత్మకూరు : అగ్రంపహాడ్ జాతరలో అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు, సమ్మక్క తల్లిని తీసుకొస్తున్న పూజారులు

మడికొండ : అమ్మవారిపేట జాతర ప్రాంగణంలో భక్తులు, (ఇన్‌సెట్‌లో) ఫైరింగ్ చేస్తున్న డీసీపీ బారి

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఫిబ్రవరి 22 : మినీ మేడారాలు జనసంద్రంగా మారాయి. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని మినీ జాతరలకు భక్తులు పోటెత్తారు. గురువారం అగ్రంపహాడ్‌లోని గోనెల సారంగపాణి ఇంట్లో పూజారులు గోనెల వెంకన్న, గోనెల రవీందర్, గుల్లపల్లి సాంబశివరావు, సహాయ పూజారులు ఉడుతనబోయిన గోవర్ధన్, రేగుల సునీత, సిరిపురి శారద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సమ్మక్క తల్లిని ప్రధాన పూజారి గోనెల సారంగపాణి డప్పు చప్పుళ్లు, వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ గద్దెకి చేర్చారు. కాగా, జాతరలో ప్రధాన ఘట్టాన్ని తిలకించేందుకు లక్షలాది భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, డీసీపీ రవీందర్, ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిశోర్‌కుమార్, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐలు సంతోష్, రవిరాజు, ఎండోమెంట్ అధికారి శేషగిరి, జాతర చైర్మన్ శీలం రమేశ్ పాల్గొన్నారు. కాగా, ఈ సారి జాతరలో పోలీసులు 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అయితే, అగ్రంపహాడ్ జాతరకు వెళ్లే ఎనుమాముల నుంచి రెడ్డిపాలెం మీదుగా అక్కంపేట దారిలో చిమ్మచీకట్లు అలుముకున్నాయి. రహదారి వెంట లైట్లు, సైన్‌బోర్డులు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఎల్కతుర్తి మండలంలోని దామెర జాతరలో పూజారి మద్దె భూమయ్య ఆధ్వర్యంలో మద్దె కొండయ్య, భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు, కొత్తకొండ జాతరల్లో కోయ పూజారులు సమ్మక్క తల్లిని డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ గద్దెపైకి తీసుకొచ్చారు. కాగా, మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవార్లను దర్శించుకున్నారు. నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, జాతర కమిటీ చైర్మర్లు మాడుగుల వీరస్వామి, ఊదరి రవీందర్, ఠాకూర్ రాంసింగ్, కొత్తకొండ ఆలయ ఈవో కిషన్‌రావు, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చల్లా దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం మద్దిమేడారం, టేకుల మేడారం జాతరలకు భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరల్లో ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ శ్రీనివాస్, ఎస్సై నగేశ్ నేతృత్వంలో బందోబస్తు చేపట్టారు. తహసీల్దార్ రాజేశ్, ఎంపీవో కూచన ప్రకాశ్, వైద్యాధికారి శశికుమార్, ఎండోమెంట్ మహబూబాబాద్ జిల్లా అధికారి నందనం కవిత, భిక్షమాచారి, ఆలయ కమిటీ చైర్మన్ గాదె సుదర్శన్, పూజారులు దురిశెట్టి సమ్మయ్య, హరికృష్ణ, ధర్మపురి సువర్ణ, కిష్టయ్య, ఇరిగేషన్ శాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. నగరంలోని అమ్మవారిపేటలో గురువారం రాత్రి దామెరగుట్ట నుంచి సమ్మక్కను పోలీసుల బందోబస్తు నడుమ పూజారులు తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చొరవతో తొలిసారిగా మేడారంలో జరిపినట్లు ఇక్కడ కూడా సమ్మక్క రాక సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ బారి 303 వెపన్‌తో మూడు రౌండ్లు ఫైరింగ్ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే, నడికూడ మండలంలోని పులిగిల్ల , కంఠాత్మకూర్ గ్రామాల్లో మినీ జాతరలు వైభవంగా జరిగాయి.

తల్లుల దీవెనలతో సాగునీరు : ఎమ్మెల్యే పల్లా

మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వేలేరు, ఫిబ్రవరి 22 : సమ్మక్క-సారలమ్మ తల్లుల దీవెనలతో ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పీచర గ్రామంలోని మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన పైపులైన్ పనుల్లో ఒక ప్యాకెజ్ పూర్తయి మండలంలోని కొన్ని ప్రాంతాలకు నీళ్లు కూడా వస్తున్నట్లు పేర్కొన్నారు. కన్నారం నుంచి పీచర గ్రామానికి సాగునీరు వచ్చే పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. గండి రామారం లిఫ్ట్ పనులకు ఉత్తర్వులు వచ్చినట్లు చెప్పారు. ఈ ప్రాంత కరువును పారదోలేందదుకు అందరు సహకరించాలని కోరారు. గతంలో ఈ సమయానికి పశువులు దాగేందుకు కూడా నీళ్లు ఉండేవి కావని, ఇప్పుడు రెండు, మూడు పంటలకు సరిపోయే సాగునీరు అందుతున్నదని హర్షం వ్యక్తం చేశారు. సోడాషపల్లి క్రాసు వద్ద పైపులైన్‌కు ప్రత్యేక పూజలు చేశారు.

వేలేరు : దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మండలంలోని పీచర మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, వైస్ ఎంపీపీ సంపత్, కో ఆప్షన్ సభ్యుడు జానీ, జాతర కమిటీ చైర్మన్ కొయ్యడ మహేందర్, మండలాధ్యక్షుడు నర్సింగరావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాంగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

శాయంపేటకు త్వరలో అంబులెన్స్ : ఎమ్మెల్యే గండ్ర

మొక్కుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, ఫిబ్రవరి 22 : మండలానికి త్వరలోనే అంబులెన్స్ కేటాయిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని జోగంపల్లి జాతరలో సమ్మక్క-సారలమ్మ గద్దెలకు మొక్కులు చెల్లించారు. అనంతరం మాట్లాడుతూ.. జాతరలో కమ్యూనిటీ భవనం, ప్రహరీ, గేటు ఏర్పాటుకు సీడీఎఫ్ నిధులు మంజూరు చేస్తానన్నారు. కాట్రపల్లి, రాజుపల్లి, కొప్పుల గ్రామాలకు బస్సులను పునరుద్ధరిస్తామన్నారు. గత వర్షాలకు చెరువులు దెబ్బతిన్నాయని, వాటి పునరుద్ధరణకు రూ.69కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఎస్సారెస్పీ కాల్వకు నీళ్లు రావడం లేదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఎస్ఈతో మాట్లాడారు. 26న శాయంపేటలో తాగునీరు, విద్య, వైద్యం తదితర శాఖలపై సమావేశం ఏర్పాటు చేయాలని ఎంపీవో రంజిత్‌కు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, కోశాధికారి అమ్మ అశోక్, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దూదిపాల బుచ్చిరెడ్డి, పన్నాటి జలేందర్, పరి పూర్ణాచారి, చిందం రవి, మారెపల్లి బుజ్జన్న, కుమారస్వామి, పత్తి శ్రీను, కుక్కల భిక్షపతి పాల్గొన్నారు.

అమ్మవార్లకు మొక్కుతున్న మాజీఎమ్మెల్యే గండ్ర, జడ్పీ వైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

తల్లుల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

సమ్మక్క-సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని జోగంపల్లి జాతరలో గురువారం వారు మొక్కులు చెల్లించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో రవాణా వ్యవస్థ బాగా లేని సమయంలో మేడారం వెళ్లలేని ప్రజలు బండ్లు, వాహనాల్లో మినీ జాతరలకు వచ్చి అమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేవారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా

నడికూడ, ఫిబ్రవరి 22 : మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన నక్క కృష్ణ స్వామి కుటుంబంతో కలిసి ట్రాక్టర్‌లో వెళ్తుండగా బోల్తా పడింది. స్థానికుల కథనం ప్రకారం.. గురువారం కంఠాత్మకూర్‌లోని సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు కాగా, వెంటనే పరకాల దవాఖానకు తరలించారు.

కొడుకులు మాట వినడం లేదని తండ్రి ఆత్మహత్య

పైడిద్ద(ఫైల్)

ఆత్మకూరు, ఫిబ్రవరి 22 : ఇంటి స్థలం పంచాయితీ విషయంలో కుమారులు తన మాట వినడం లేదని తండ్రి పురుగుల మందు తాగి గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై ప్రసాద్ కథనం ప్రకారం.. ఆత్మకూరు గ్రామానికి చెందిన తన్గుల పైడిద్ద (60)కు నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరికీ వివాహం జరిగింది. ఇటీవల ఇంటి స్థలం విషయంలో కుమారులు రవి, శ్రీనివాస్ గొడవ పడుతున్నారు. పంచాయితీ కోసం పెద్ద మనుషుల వద్దకు కొడుకులు వెళ్లడం నచ్చక బుధవారం రాత్రి పైడిద్ద పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య గోపమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నగదు, బంగారు నగలు అపహరణ

శాయంపేట, ఫిబ్రవరి 22 : పర్సులోని నగదు, బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఎస్సై దేవేందర్ కథనం ప్రకారం.. పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన కొలిపాక చేరాలు తన తమ్ముడి పిల్లలను తీసుకుని ఎంజీఎం దవాఖానకు వెళ్లేందుకు మాందారిపేట స్టేజీ వద్ద బస్సు ఎక్కాడు. ఆధార్ కార్డు కోసం చూడగా పర్సు కనిపించలేదు. అందులో రెండు బంగారు గొలుసులు, రెండు ఉంగరాలు, వెండి పట్టీలు, రూ.8వేల నగదు ఉన్నట్లు తెలిపాడు. వీటి విలువ రూ.1.15లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బ్యాంకు కాలనీలో..

పోచమ్మమైదాన్ : కొత్తవాడ బ్యాంకుకాలనీలోని రెండిళ్లలో గురువారం చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రిటైర్డ్ టీచర్ సాంబారి రాజశేఖర్ కుటుంబ సభ్యులు రెండు రోజుల క్రితం సింగపూర్‌కు, అద్దెకు ఉంటున్న గంగుల సంతోష్ కుటుంబ సభ్యులు మేడారం జాతరకు వెళ్లారు. రెండిళ్లకు తాళాలు వేసి ఉండగా దొంగలు ప్రవేశించి రాజశేఖర్ ఇంటిలో రెండు తులాల బంగారం, వెండి వస్తువులు, సంతోష్ ఇంటిలో రూ.62 వేల విలువ గల వస్తువులు చోరీ చేశారు. కాగా, మేడారం జాతర, ఇతర ప్రాంతాలకు వెళ్తున్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని సీఐ తుమ్మ గోపి సూచించారు.

వివాహిత అదృశ్యం

ఖిలావరంగల్, ఫిబ్రవరి 22: గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన బాలత కల్పన (34) తన కమారుడు దేవాన్ష్‌ను తీసుకొని అబ్బనికుంటలో ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు ఈ నెల 15న ఇంటి నుంచి బయల్దేరింది. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె సోదరుడు నరసింహాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రాణం తీసిన సరదా

- బర్రెపై ఎక్కి చెరువు దాటుతుండగా ప్రమాదం
- నీటిలో మునిగి బావ, బావమరిది మృతి

గబ్బెల అనిల్, బర్ల గోపాల్(ఫైల్)

ఐనవోలు, ఫిబ్రవరి 22: బర్రెపై ఎక్కాలనే సరదా ఇద్దరి ప్రాణాలు తీసింది. చెరువులో మునిగి బావ, బావమరిది మృతి చెందిన ఘటన గర్నిళ్లపల్లిలో జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గబ్బెట బాబు-లక్ష్మి దంపతులకు కుమారుడు అనిల్(25), లక్ష్మి సోదరుడు రాంనగర్ గ్రామానికి చెందిన బర్ల రాజు-రాధిక దంపతుల కుమారులు గోపాల్ అలియాస్ గోపి(11), బర్ల శివ తమ సోదరితో కలిసి ఇటీవల అత్తమ్మ ఇంటికి వచ్చారు. గురువారం మధ్యాహ్నం అనిల్‌తో కలిసి గోపాల్, శివ బావి వద్దకు వెళ్లారు. బర్రెలను కడిగి చెరువు దాటించే క్రమంలో అనిల్, గోపాల్ సరదాగా ఓ బర్రెపై ఎక్కి కూర్చుకున్నారు. అలాగే, శివ మరో బర్రెపై ఎక్కి చెరువు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు అనిల్, గోపాల్ బర్రెపై నుంచి చెరువులో పడిపోయారు. అనిల్‌కు ఈత వచ్చినా గోపాల్ గట్టిగా పట్టుకోవడంతో ఇద్దరూ మునిగిపోయారు. వెంటనే మరో బర్రెపై ఉన్న శివ ఈత కొట్టుకుంటూ బయటకు వచ్చి చుట్టుపక్కల రైతులకు సమాచారం ఇచ్చాడు. వారు వచ్చి అనిల్, గోపాల్‌ను బయటకు తీయగా అప్పటికే మృతి చెందారు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. ఇద్దరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పోలీస్ వర్సెస్ డాక్టర్

కారు పార్కింగ్ విషయంలో వాగ్వాదం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 22 : 'నా జాగలో నేను కారు పెట్టుకున్న.. ఫొటో ఎందుకు తీశావ్.. ట్రాఫిక్‌కు ఏమీ ఇబ్బంది కలగడం లేదు కదా?.. మీరు ట్రాఫిక్ పోలీసులు కాదు కదా? ఫొటో ఎందుకు తీస్తున్నారంటూ డాక్టర్, ఓ ఎస్సై వాగ్వాదానికి దిగారు. అంతటితో ఆగకుండా ఆ ఎస్సై షాపుల ఎదుట పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను ఫొటో తీస్తూ హల్‌చల్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ పోలీస్‌స్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్సై కాకాజీకాలనీలో హల్‌చల్ సృష్టించాడు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాహనాలను ఫొటో తీస్తూ ఇక్కడ వాహనాలు పార్కింగ్ చేయవద్దన్నారు. నగరంలోని రోడ్లన్నీ మేడారం మహాజాతరతో బోసిపోయి ఉంటే ఆ ఎస్సై మాత్రం ఇక్కడ ట్రాఫిక్ జామ్ అవుతుందని వాహనాలను పార్కింగ్ చేయకుండా అడ్డుకున్నాడని, కాకాజీ కాలనీలోని షాపుల ఎదుట పార్కింగ్ చేసిన వాహనాలను అక్కడి నుంచి తొలిగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా ఆ ఎస్సై అక్కడే హారన్ కొడుతూ వాహనాలు తొలగించే వరకూ వెళ్లలేదు. ఈ క్రమంలో ఓ దంత వైద్యుడితో వాగ్వాదానికి దిగాడు. నగరవీధుల్లో తన పోలీసు జీపుల్లో చక్కర్లు కొడుతూ రోడ్డుపై పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను ఫొటో తీస్తూ హంగామా సృష్టించాడని, అసలు ట్రాఫిక్ పోలీసులు చేయాల్సిన డ్యూటీ ఆ ఎస్సై చేయడం ఏందని ప్రశ్నించారు.

వారసుల మధ్య ఆస్తి తగాదా

తండ్రి అంత్యక్రియలు ఆలస్యం

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 22 : ఆస్తి కోసం గొడవ పడుతూ కుమారులు తండ్రి అంత్యక్రియల నిర్వహణను ఆలస్యం చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె రాజిరు (75) బుధవారం రాత్రి మృతి చెందాడు. అతడి ముగ్గురు కుమారులు, కూతురు, మనుమరాలి మధ్య భూ సమస్యలు ఉండడంతో తండ్రి అంత్యక్రియలు చేయకుండా గొడవకు దిగారు. విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజ్‌కుమార్ అక్కడికి చేరుకొని వారితో మాట్లాడి నచ్చజెప్పారు. దీంతో తండ్రి అంత్యక్రియలను కుమారులు యథావిధిగా చేశారు.

నేడు కేయూ పరిధిలో సెలవు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 22 : మేడారం జాతర సందర్భంగా కేయూ పరిధిలోని కాలేజీలు, కార్యాలయాలకు రిజిస్ట్రార్ మల్లారెడ్డి సెలవు సె